సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

ఇంజినీరింగ్ కళాశాలలో
వసతులు కల్పించాలి
ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 17 : జిల్లా కేంద్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలో మెరుగైన వసతులను కల్పించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన ఇంజినీరింగ్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. మానుకోట జిల్లాలో గిరిజన ప్రాంతవాసులు ఎక్కువగా ఉంటారని, ఇక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ప్రధాన ఉద్దేశంతోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రస్తుతం ఈ కళాశాలలో రెండో సంవత్సరం నడుస్తున్నదని, కళాశాలలో బాలురు, బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి ఉందని కానీ,లైబ్రరీ,ల్యాబ్, ఫర్నిచర్, తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారన్నారు. గతంలో భవనం కోసం స్థలం కేటాయించారని, సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులు, హాస్టల్ వసతి, టీచింగ్ ఫ్యాకల్టీ, కళాశాల పరిసరాలను పరిశీలించారు. జేఎన్‌టీయూ వీసీతో చర్చించి సమస్యలు పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బలరాంనాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్ ఎడ్ల వేణుమాదవ్, నాయకులు మార్నేని రఘు, వెంకన్న, కిరణ్ పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలలో ఉపాధ్యాయుడిగా..

డోర్నకల్: వెన్నారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుంచి 7 వరకు చదివిన వెగ్గళం విజయ్ అదే పాఠశాలకు ఉపాధ్యాయుడిగా వచ్చారు. డీఎస్సీ-24లో 46వ ర్యాంకు సాధించాడు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.

సింధుజకు సన్మానం

కొత్తగూడ :డీఎస్సీ-2024లో ఏజెన్సీ ప్రాంతం నుంచి ఉద్యోగం సాధించిన సోలం సింధుజను ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ గురువారం సన్మానించారు. పుట్టలభూపతికి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి సింధుజ కడుపేదరికాన్ని ఎదురించి డీఎస్సీలో ఉద్యోగం సాధించి, విధుల్లో చేరారని తెలిపారు. కొత్తగూడ మండల కేంద్రంలో స్పోర్ట్స్ పాఠశాలలో ఆమెను సన్మానించినట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం సారయ్య, ఉపాధ్యాయులు సుబ్బారావు, కొమ్మాలు, శ్రీనివాస్, సర్వసతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పంట పొలాలకు హైమాస్ట్ వెలుగులు
నిరుపయోగమైన చోట ఏర్పాటు

జాఫర్‌బాద్ ఊరు శివారులో పొలాల వద్ద హైమాస్ట్ లైటు

బయ్యారం, అక్టోబర్ 17 : మండలంలోని జాఫర్‌బాద్ గ్రామంలో సుమారు రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు నిరుపయోగంగా మారాయి. గ్రామ ముఖ్య కూడలిలో ఏర్పాటు చేస్తే గ్రామంలో వెలుగులు విరజిమ్మి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేది. కానీ, ఎవరికీ ఉపయోగపడని విధంగా గ్రామ శివారులోని పంటపొలాలు, కొద్ది దూరంలో ఉన్న గుడి, బడి వద్ద ఏర్పాటు చేశారు. వాటిని బిగించి 20రోజులు గడుస్తున్నా కరెంటు సౌకర్యం లేక ఉపయోగంలోకి రాలేదు. అయితే, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసిన విధానాన్ని చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పొలాలకు వెలుగులు ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

108 వాహనంలో ప్రసవం

తొర్రూరు, అక్టోబర్ 17: మడిపల్లి గ్రామానికి చెందిన గిత్త సరిత అనే గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో గురువారం కుటుంబ సభ్యులు ఆమెను 108 వాహనంలో వర్ధన్నపేట ఏరియా వైద్యశాలకు తరలిస్తున్నారు. పురిటి నొప్పులు ఎక్కవ కావడంతో 108 సిబ్బంది ఈఎంటీ ఉదయ్‌కుమార్, రమేశ్ ప్రసవం చేశారు. శిశువు మెడకు బొడ్డు తాడు చుట్టుకొని ఉండడంతో సిబ్బంది చాకచక్యంగా తొలగించారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. 108 సిబ్బందిని సరిత కుటుంబ సభ్యులు అభినందించారు.

గూడూరు: ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

బయ్యారం: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

ఇందిరమ్మ కమిటీలు అప్రజాస్వామికం

వాటిని రద్దు చేయాలని పలువురి డిమాండ్

బయ్యారం, అక్టోబర్ 17: ఇందిరమ్మ కమిటీలను అప్రజాస్వామికంగా ఎన్నుకుంటున్నారని ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు రామగిరి భిక్షం, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం అన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్‌పార్టీ జోక్యాన్ని నిరసిస్తూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సీనియర్ అసిస్టెంట్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేస్తున్న కమిటీల నిర్మాణం సరిగ్గా లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లను అమ్ముకొని రూ.లక్షలు దండుకొనేలా వ్యవహరిస్తున్నారని, తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకొని కమిటీలను రద్దు చేయాలన్నారు. ప్రజాస్వామికంగా కమిటీలను ఏర్పాటు చేసి, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని, లేకపోతే భవిష్యత్ కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతకాని రాకేశ్, తిరుమలేశ్, లింగమల్లు, భూషణ్‌రావు, పొన్నం రమేశ్, మంగీలాల్, మహేశ్, భగవాన్, హనుమ పాల్గొన్నారు.

గ్రామసభల్లో ఎన్నుకోవాలి

మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామసభల ద్వారా మాత్రమే ఎన్నుకోవాలని బీఆర్ఎస్ దామ్యతండా అధ్యక్షుడు బానోత్ నవీన్‌నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో, గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారి, సెక్రటరీ కలిసి గ్రామంలో చర్చించిన తర్వాతనే ఇందిరమ్మ కమిటీలను నియమించాలన్నారు. ఇటీవల కొంతమంది కాంగ్రెస్ నాయకులు కేవలం తమ పేర్లు మాత్రమే రాసుకొని కమిటీలు ఏర్పాటు చేశారని, జిల్లా, మండల స్థాయి అధికారులు వాటిని రద్దు చేసి గ్రామప్రజల సమక్షంలో కమిటీలు వేయాలన్నారు. కొంతమంది నిర్ణయాల వల్ల తండాల్లో వాగ్వాదం జరిగే అవకాశం ఉందని, కలెక్టర్ ఈ కమిటీల ఎన్నిక ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అందరికీ న్యాయం చేయాలన్నారు.

పార్టీలకతీతంగా వేయాలి

గూడూరు : పార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీలు వేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, జిల్లా నాయకుడు వాంకుడోత్ కరార్‌సింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో వీరస్వామికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతందన్నారు. కేవలం కాంగ్రెస్ నాయకులనే కమిటీల్లో నియమిస్తే ఆ పార్టీ వారికే న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రహీం, వెంకన్న, బాలు, రమేశ్, బోడ ఎల్లయ్య, రాములు, హరీశ్, కుమార్ పాల్గొన్నారు.

గుడుంబాపై ఉక్కుపాదం

- జిల్లావ్యాప్తంగా పోలీసుల దాడులు
- గుడుంబా స్వాధీనం, బెల్లంపానకం ధ్వంసం

మహబూబాబాద్ రూరల అక్టోబర్ 17 : మండలంలోని కొమ్ముతండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు గురువారం రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అక్రమంగా గుడుంబా తయారీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దాడుల్లో 20లీటర్ల గుడుంబా, 50 కిలోల నల్లబెల్లం, 30కిలో పటికను స్వాధీనం చేసుకొని, 80 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సూరయ్య, కానిస్టేబుల్ రాజగోపాల్‌రెడ్డి, రాందాస్, ఉమ, హైమా, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ: బెల్లం పానకాన్ని చూపుతున్న పోలీసులు

మహబూబాబాద్ రూరల్: బెల్లం పానకం ధ్వంసం చేస్తున్న పోలీసులు

కురవి, సీరోలులో..

కురవి(సీరోలు) : ఎస్సీ ఆదేశాల మేరకు కురవి, సీరోలు పోలీసులు గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. కురవి మండలంలోని జగ్యాతండాలో దాడులు చేసి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేశారు. రేకులతండాలో 100లీటర్ల పానకం ధ్వంసం చేసి, 10లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు కురవి ఎస్సై సతీశ్ తెలిపారు. అలాగే సీరోలు మండలం గోపతండాలో ఎస్సై నగేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కేసముద్రంలో..

కేసముద్రం : రంగాపురం గ్రామంలో గుడుంబా స్థావరాలపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఎస్సై మురళీధర్‌రాజు కథనం ప్రకారం.. రంగాపురంలో గుడుంబా తయారు చేస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసి 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, వంద లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై ఇమామ్, పోలీసులు రాజు, మహేందర్, హైమ, అరుణ పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్ : గుడుంబా స్థావరాలపై డోర్నకల్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. సీఐ రాజేశ్ కథనం ప్రకారం.. తెల్లబండ తండాలో గుడుంబా స్థావరాలపై దాడి చేసి 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 500 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై వంశీధర్, కానిస్టేబుల్ సైదులు, వీరన్న పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం : మండలంలోని రామచంద్రాపురం, పెంకుతండాల్లోని గుడుంబా స్థావరాలపై గురువారం పోలీసులు దాడి చేశారు. 50 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేశారు. రామచంద్రారం గ్రామానికి చెందిన సావిత్రి, కోమటిపై కేసు నమోదు చేసినటట్లు ఎస్సై తెలిపారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : మండలంలోని వివిధ తండాల్లో ఎస్సై చిర్ర రమేశ్‌బాబు పోలీసులతో కలిసి గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. హనుమాన్ నగర్ శివారు భూక్యా ధాన్యతండా, మీట్యతండా శివారు పంతులతండాలో దాడులు నిర్వహించి భూక్యా సుగుణ వద్ద 8 లీటర్ల గుడుంబాను, 100 లీటర్ల బెల్లం పానకం, భూక్యా వీరన్న వద్ద 6 లీటర్ల గుడుంబా, 50 లీటర్ల బెల్లం పానకంలను పట్టుకొని ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా గుడుంబాను నిర్వహిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట : మండలంలోని రూప్లాతండాలో ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. తండాలో నిల్వ ఉంచి 40కిలోల నల్లబెల్లం, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 400 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేశారు. బెల్లం నిల్వ ఉంచిన ఒకరిపై కేసు నమోదు చేశారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి:వాల్యతండాలో దంతాలపల్లి పోలీసులు దాడులు నిర్వహించినట్లు ఎస్సై రాజు తెలిపారు. గురువారం ఎస్సై మాట్లాడుతూ తండాలో గుడుంబా తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామన్నారు. 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఒకరి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మరిపెడలో..

మరిపెడ: గాలివారిగూడెం శివారు తండాల్లో గుడుంబా స్థావరాలపై దాడు చేసినట్లు గురువారం ఎస్సైలు సతీశ్, సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాలివారిగూడెం శివారు తండాల్లో దాడి చేసి 20 లీటర్ల గుడుంబా, 300 లీటర్ల పానకాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి శివారు మంచ్యా తండాలో పోలీసులు గురువారం గుడుంబాస్థావరాలపై దాడులు చేశారు. ఎస్సై ఝాన్సీ మాట్లాడుతూ.. 10 లీటర్ల గుడుంబా, 200 లీటర్ల పానకం లభ్యమయ్యాయి. పానకాన్ని ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పెండింగ్ డీఏలు ప్రకటించాలి

మహబూబాబాద్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. గురువారం పట్టణంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, మురళీకృష్ణ, యాకూబ్, జనార్దన్ పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి సైన్స్ సెమినార్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 17 : పట్టణంలోని ఏకశిలా హైస్కూల్‌లో నేడు జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పొటెన్షియల్ కన్సర్స్' అనే అంశంపై సెమినార్ ఉంటుందని, జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల నుంచి 8 -10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలన్నారు. ఎంపికైన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు.

విద్యార్థులకు కళా ఉత్సవ్ పోటీలు

మహబూబాబాద్ రూరల్: గుమ్ముడూరు ఎంపీపీఎస్ బాలికల పాఠశాలలో గురువారం జిల్లా స్థాయి కళాఉత్సవ పోటీలను నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 9,10,11,12వ తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇన్‌స్ట్రుమెంట్ మ్యూజిక్, డ్యాన్స్, విజువల్ ఆర్ట్, స్టోరీ టెల్లింగ్ పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను డీఈవో రాజేశ్వర్ అందజేశారు. కార్యక్రమంలో ఏఎంవో చంద్రశేఖర్ ఆజాద్, శ్రీరాములు, ప్రవీణ్, శ్రీనివాస్, వసంత, పవన్ పాల్గొన్నారు.

ఖాళీ గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని ఆందోళన

కేసముద్రం : ఖాళీ గ్యాస్ సిలిండర్లు తీసుకెళ్లి తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని గురువారం మండలంలోని ధన్నసరి గ్రామ విని యోగదారులు గ్యాస్ సరఫరా చేసే ఆటో ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెక్కొండలోని ఓ గ్యాస్ ఏజెన్సీ వారు వినియోగదారుల నుంచి ఖాళీ సిలిండర్లు తీసుకవెళ్లి ఇవ్వడం లేదన్నారు. సిలిండర్ కోసం బుక్ చేసి చాలారోజులవుతున్నా సరఫరా చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల శ్రీనివాస్‌రెడ్డి, వేం సుధాకర్‌రెడ్డి, ఎడ్ల రవీందర్‌రెడ్డి, సోమ రాజేశ్, సుంచు వెంకన్న, కట్ట రాజు, పట్ల యాదగిరి, లింగాల సుమన్, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్‌లో కొలిక్కిరాని చర్చలు

కేసముద్రం, అక్టోబర్ 17 : మార్కెట్‌లో పని చేసే కూలీలకు రేట్లు పెంచాలనే విషయంపై గురువారం మార్కెట్‌లో జరిగిన చర్చలు కొలిక్కిరాలేదు. కూలీలకు రెండేళ్లకోసారి రేట్లు పెంచాలనే నిబంధన మేరకు 15 రోజుల క్రితం కూలీలు మెరుపు సమ్మె చేయగా, దసరా పండుగ తర్వాత చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గంట సంజీవరెడ్డి, అధికారులు, రైతులు, కార్మిక సంఘాల నాయకులు, వ్యాపారులతో చర్చలు జరిపారు. ఏకాభిప్రాయం రాకపోవడంతో చర్చలను వాయిదా వేశారు. ఈ నెల 23న మరోసారి చర్చలు జరుపుతామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు చిదురాల వసంతరావు, రైతులు పోలెపల్లి చెన్నారెడ్డి, బొబ్బాల యాకూబ్‌రెడ్డి, పెరటి వెంకట్రామనర్సయ్య, గంట దామోదర్‌రెడ్డి, కార్మిక సంఘాల నాయకులు కంచ వెంకన్న, శివ్వారపు శ్రీధర్, చాగంటి కిషన్, కార్యదర్శి అమరలింగేశ్వరరావు పాల్గొన్నారు.

24 నుంచి సమ్మె చేస్తాం..

కేసముద్రం, అక్టోబర్ 17 : మార్కెట్‌లో పని చేసే కూలీల రేట్లు పెంచకపోతే 24 నుంచి సమ్మెకు దిగుతామని కార్మిక సంఘాల నాయకులు శివ్వారపు శ్రీధర్ తెలిపారు. గురువారం మార్కెట్ ఆవరణలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎఫ్‌టీయూ టీయూసీఐలో విలీనమవుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. 23న జరుగనున్న చర్చల్లో కూలీలకు రేట్లు పెంచకపోతే ఈ నెల 24న నుంచి సమ్మె చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బట్టుమేకల రాజు, బండి రాజు, సకినాల ఐలయ్య, తరాల వెంకన్న, తురక రాధమ్మ, తార, సాంబలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

డోర్నకల్: చిల్కోడు మోడల్‌స్కూల్‌లో వృత్తి విద్యా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణభాను గురువారం తెలిపారు. 9వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తి విద్యా అందిస్తున్నామన్నారు. మోడల్ స్కూల్ విద్యార్థులకు ఖమ్మం, ముల్కలపల్లి సతీశ్ డిజిటల్ ఫొటో, వీడియో స్టూడియోలో సర్దార్ పటేల్ స్టేడియం లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వృత్తి విద్యా కోఆర్డినేటర్ సురేంద్రచంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఫణిధర్, వీరాబాబు, పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

డోర్నకల్ : 4వేల మంది అంగన్‌వాడీ టీచర్లకు 5 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సీడీపీవో లక్ష్మికి గురువారం అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేయాలని, హెల్పర్స్ నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి లీలాదేవి, అధ్యక్షురాలు సరోజ, విక్టోరియా, పద్మ, అరుణ, లక్ష్మి, పార్వతి, సీత, వసంత పాల్గొన్నారు.

విలీన సభను విజయవంతం చేయాలి

కొత్తగూడ : భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టీయూ)40 సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాడుతున్నదని, ఈనెల 20 న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ)లో విలీనం కానుందని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ల్యాదళ్ల రాజు, ఈరెల్లి మల్లేశ్, కంగాల పాపన్న, జన్ను అనిల్, రాజు, సాంబయ్య, జంపయ్య, అచ్చయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు

గార్ల, అక్టోబర్17: భూక్యా రాజు మెమోరియల్ 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, బ్రహ్మోత్సవాల సందర్భంగా మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలోని మినీస్టేడియంలో 18 నుంచి 20 వరకు నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు బంజార యువజన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఆర్‌టీఎస్ అధికారి భూక్యా కన్నానాయక్ తెలిపారు. ఈ మేరకు గురువారం మర్రిగూడెంలో మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి కబడ్డీ పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంట్రీల నమోదుకు 9014118193, 9010943242 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

తాగునీటి సమస్య రానీయం..
మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్

తొర్రూరు, అక్టోబర్17 : గ్రామాల్లో చేతి పంపులకు మరమ్మతు చేయించి, తాగునీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో గురువారం నిర్వహించిన తొర్రూరు, పెద్దవంగర మండలాల గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు సక్రమంగా అందించేందుకు తాగునీటి సహాయకులను నియమిస్తున్నదన్నారు. అందులో భాగంగానే తొర్రూరులో మంచినీటి సహాయకుడికి నాలుగు రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ ఏఈఈలు పీ వెంకటేశ్వర్‌రెడ్డి, యాకూబ్‌పాషా, నిశాంక్, మంచినీటి సహాయకుల జిల్లా శిక్షకుడు అబ్బాస్ పాల్గొన్నారు.

జిల్లాను ముందుంచాలి

మహబూబాబాద్ రూరల్ : జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందుంచాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి మురళీధర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కీటక జనిత వ్యాధులు చికెన్‌గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలు పీహెచ్‌సీల డాక్టర్లు, సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ఆదిత్య UPVC Windows Superwisers కావలెను. వెంటనే సంప్రదించగలరు. సెల్ నెంబర్: 9849943483, 8309924558
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఆదివాసీలపై దాడులను అరికట్టాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 17 : తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కుమ్రంభీం వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, రమేశ్, శివ పాల్గొన్నారు.

కుమ్రంభీం వర్ధంతి

డోర్నకల్ : బూర్గుపాడు గ్రామంలో కుమ్రంభీం వర్ధంతిని గురువారం నాయక్‌పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బా శ్రీను మాట్లాడుతూ.. జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు కుమ్రంభీం అన్నారు. ఈ కార్యక్రమంలో దబ్బా వెంకన్న, సీపీఎం మండల నాయకులు శ్రీనివాస్, ముత్యాలరావు, శ్రీను, అజయ్‌కుమార్, శ్రీరామ్ పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం, అక్టోబర్17 : కుమ్రంభీం వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని ఆయన విగ్రహం వద్ద గురువారం కుల పెద్దలు వట్టం వెంకటేశ్, మెస్సు భిక్షం ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొట్టెం పుల్లయ్య, వర్స ప్రకాశ్, ఇర్స రామారావు, పర్శక రమ, సంపత్, వట్టం శ్రీనివాస్, సాంబశివరావు, రాకేశ్ పాల్గొన్నారు.

ఇసుక డంపు సీజ్

చిన్నగూడూరు, అక్టోబర్17: మండల కేంద్రంలోని రైస్‌మిల్ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపును గురువారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన డంపులో 20 ట్రిప్పులకు పైనే ఇసుక ఉన్నా, అధికారులు 5, 6 ట్రిప్పులుగా లెక్కలు చెబుతున్నారని స్థానిక